

## రైతుల పట్ల చిత్తశుద్ధి ఏది?

4



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 7 । సెప్టెంబరు । 2025 । పేజీలు 5






# 12 లోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

4



# తిమ్మాపూర్ చెరువుకు మళ్లీ గండి

2



## సొంతూరుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి

భిక్కనూరు అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చాలా సంవత్సరాల తర్వాత కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య తన తల్లి గారి ఇంటికి రావడం జరిగింది.తన ఇంటి చుట్టుపక్కల వారందరినీ కలిసి గ్రామ విశేషాలు అడిగి తెలుసుకున్నారు.తదనంతరం ముత్యాలమ్మ గుడిని దర్శించుకుని,గ్రామ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి మొన్న అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు శాలువాతో ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, అధ్యక్షులు కుమ్మరి నరేందర్, కార్యవర్గ సభ్యులు ప్రమీల, పావని ,బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి బంగారు పతకం

భిక్కనూరు అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)



భిక్కనూరు మండలానికి చెందిన మధుప్రియ రాజధాని హైదరాబాదులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ విక్టరీ రన్ లో మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా కోచ్ భరత్ రాజ్ మాట్లాడుతూ..ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల కు అధికారుల ప్రోత్సాహం మరియు అండదండలు ఉంటే జిల్లాకు మరియు రాష్ట్రానికి మరిన్ని అవార్డులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఓటు చోర్ పై

## భారత ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి !

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)

పి సి సి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ పిలుపు మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు బొయిని శంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి, గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. మెషిన్ రీడబుల్ ఓటరు జాబితాను ఫోటోలతో పాటు ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచాలని తొలగింపు మరియు చేర్పు జాబితాలను బహిరంగంగా విడుదల చేసేలా చూడాలని తప్పుడు తొలగింపులకు అందుబాటులో ఉండే ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రూపొందించలని భారత ఎన్నికల సంఘాన్ని విజ్ఞప్తి చేశారు. చివరి నిమిషంలో తొలగింపు లేదా ఓట్ల జోడింపును నివారించాలే మరియు స్పష్టమైన కట్ ఆఫ్ తేదీని చాలా ముందుగానే ప్రకటించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ. బీర్కూర్ మండలంలో ప్రతి గ్రామంలో ఓటు చోర్ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓటర్లనుకార్య కర్తల ను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఇంగు రాములు, లయక్ ,ఆంబిలి బసవరాజు పటేల్, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, మాజీ ఎంపీపీ రఘు, ఆరీఫ్, కోరిమె రఘు, కాశీరాం మంద గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ చెరువుకు మళ్లీ గండి



ఎల్లారెడ్డి అక్టోబర్-6(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువు కట్టకు మళ్లీ గండిపడింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట పూర్తిగా తెగిపోవడంతో ఆయకట్ట పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ఈ చెరువుకు తాత్కాలిక మరమ్మత్తు పనులను మొదలుపెట్టి ఇటీవల పూర్తి చేశారు. కాగా ఇవాళ కురిసిన వర్షానికి మరోసారి చెరువు కట్టలో దిగువకు ప్రవహించాల్సిన నీళ్లు చెరువు కట్ట తెగడంతో చెరువులోని నీరు పూర్తిగా బయటికి వెళ్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అసలే వరి పైరు చేతికి వచ్చిన దశలో ఉందని పంట పొలాలకు నీరు వచ్చి చేరితే సుమారుగా రెండు మూడు వందల ఎకరాల్లో పంటలు నష్టపోయే అవకాశం ఉందని ఆయకట్ట రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోవడంతో ఇరిగేషన్ అధికారులు, ఆయకట్టు రైతులు కలిసి చెరువుకు ఏర్పడిన గండిని తాత్కాలికంగా పూడ్చివేయగా చెరువు కట్టకు మళ్లీ ఇవాళ గండి పడటంతో చెరువులో ఉన్న కాస్త నీళ్లు కూడా దిగువకు ప్రవహిస్తుండడంతో ఆయకట్టు రైతుల పంట పొలాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, చెరువు కట్టకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని వేడుకుంటున్నారు.

## ఆపదలో ఆదుకోవాల్సింది

## పోయి,రాజకీయమా..?


### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)



మాజీ ముఖ్యమంత్రిగా, కామారెడ్డి నియోజకవర్గం నుండి పోటీ చేసి, ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న మీ నాయకుడు కేసీఆర్ కు కామారెడ్డి ప్రజల ఓట్లు కావాలి కానీ, వారు ఆపదలో ఉంటే వచ్చి మాట్లాడించే సమయం ఉండదు, ఫామ్ హౌస్ లో పండుకుంటాడు.దొంగలు పడ్డంకా ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు, ఆపదలో రానీ చుట్టము, రాజకీయం చేయడానికి ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కాల్చడం మీకు అలవాటుగా మారింది. వరదలు వచ్చినప్పుడు ప్రజలకు మేమున్నామని మీ ప్రతిపక్ష నాయకుడుగాని, మీరు గాని, మీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గానీ ఎక్కడ పండుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గ ప్రజల ఓట్లు మాత్రం మీ కెసిఆర్ కు కావాలి, ఆపదలు వస్తే మాత్రం ప్రజల కు అండగా ఉండవలసిన మీ కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఎంజాయ్ చేస్తాడు. మీరు ఆరోపణలు చేసే ముందు మీ చరిత్ర ఏందో తెలుసుకొని చేయండి. అందుకే కామారెడ్డి జిల్లా ప్రజలు మిమ్ములను బండ కేసు కొట్టిన, మీ బుద్ధి మారటం లేదు. ఇకనైనా ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ, అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచిస్తున్నాం. ప్రజలు గమనిస్తున్నారు, సరైన సమయంలో మీకు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరిస్తున్నా. ప్రజా పాలన నడిపిస్తున్న ప్రభుత్వం పై గాని, రేవంత్ రెడ్డి పై గాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే, ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం అని పత్రికా ముఖంగా తెలిపారు.

## ఘనంగా గ్యార్మీ విందు



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 06.

ప్రముఖ హైకోర్టు న్యాయవాది 'మోయిన్ అహ్మద్ ఖాద్రి' తన స్వగ్రామమైన లింగంపేట్ లో శనివారం 'గార్వి షరీఫ్' విందు ఏర్పాటు చేశారు. ఆయనే స్వయంగా 'ఫాతిహా' చదివి మానవాళి శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. అందరూ ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని మోయిన్ అహ్మద్ ఖాద్రి ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, మత పెద్దలు, బంధుమిత్రులు హాజరై మోయిన్ అహ్మద్ ఖాద్రికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కజ్- ఏ- అహేలే సున్నత్ ఉల్ జమాత్ బాన్సువాడ 'మస్జిద్ ఏ నూర్ ' ఇస్లాంపూర అధ్యక్షుడు షేక్ నయీమ్ రజ్వి, షేక్ అత్తావుల్ ముస్తఫా, అబ్దుల్ ఖుద్దూస్, అబ్దుల్ ఖయ్యూం, డాక్టర్ మస్తాన్, ఎల్.ఎల్. బి విద్యార్థి (తెలంగాణ విశ్వవిద్యాలయం) 'మొహమ్మద్ బుర్హానుద్దీన్' పాల్గొన్నారు.





# ఇంట్లో దొంగతనం ..

## బంగారం, వెండి నగలు తస్కరణ

గాంధారి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలో దొంగతనం ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా మెకానిక్ షాపు నడుపుతున్న బర్ధావల్ బాలు అనే వ్యక్తి నిన్న రాత్రి తన షాపు మరియు ఇంటికి తాళం వేసి అత్తగారు ఉన్న బీర్మల్ తండాకు పండుగ నిమిత్తం వెళ్లాడు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగిలి ఉండగా, లోపల బీరువా ధ్వంసమైనట్లు గుర్తించాడు.దీనిలో ఉంచిన ఒక తులం బంగారం, రెండు జతల బంగారు కమ్మలు, 60 తులాల వెండి నగలు మరియు నగదు మొత్తాన్ని గుర్తు తెలియని దొంగలు అపహరించి వెళ్లిపోయినట్లు తెలిపారు. బాధితుడు మెకానిక్ బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్. ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై ఎస్ఐ ఆంజనేయులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్‌వి తప్పుడు ఆరోపణలు

**-ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనిస్తున్నారు**

**-స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ప్రజలే బుద్ధి చెపుతారు...**

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య**



నాగిరెడ్డిపేట్,అక్టోబర్06(ప్రజాజ్యోతి):
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బీఆర్ ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య ఆరోపించారు.సోమవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పకృతి విపత్తు వస్తే ఆపదలో ఆదుకోవాల్సింది పోయి,బిఆర్ఎస్ నాయకులు వాటిపై రాజకీయాలు చేస్తున్నారని, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు కూడా రైతుల పట్టించుకోలేదని,గతంలో పంటలు ముంపుకు గురై రైతులకు ఎంత చెల్లించారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. కానీ గత ఎన్నడూ లేని విధంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసి మండలంలో 2,835 ఎకరాలు పంటలు ముంపుకి గురై, 2663 మంది రైతులు నష్టపోయారని తెలిపారు. అందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి జిల్లా కేంద్రంతో పాటు,ఈ నియోజకవర్గంలో పర్యటన చేయించారని ముంపు ప్రాంతాలను సందర్శించి వరద బాధిత రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అతి త్వరలో ప్రభుత్వం రైతులకు నిధులు ఆదుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు.అలాగే భారీ వర్షాలకు తెగిపోయిన చెరువులు,కుంటలతో పాటు పోచారం ప్రధాన కాలువకు ఏర్పడిన గండ్లను పూడ్చివేయడానికి అత్యవసర నిధికింద కోటి రూపాయలు మంజూరు వాటి మరమ్మత్తులు చేస్తున్నామని బిఆర్ఎస్ నాయకులకు అవి కనబడడం లేదా అని ఎద్దేవా చేసారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. కానీ ఈ ప్రభుత్వ హయాంలో పేదల అభివృద్ధి కోసం ఇందిరమ్మఇండ్లు కట్టిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ అది అన్నారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్ సొయి లేకుండ మాట్లాడుతున్నారని, ఒక ముఖ్యమంత్రిని విస్మరించే స్థాయి నిధి కాదని హెచ్చరించారు.ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావు నాగిరెడ్డిపేట్ లో పర్యటించి భారీ వర్షాల కారణంగా పంటలు ముంపుకు గురై రైతులు నష్ట పోతే ముఖ్యమంత్రి ఆదుకున్న పాపాన పోలేదని ఆరోపించడం సరైంది కాదని దెబ్బ తిన్నా రోడ్లు,చెరువులు,కుంటలు కాలువలు పునరుద్ధరణ చేయడం లేదనదంలో అర్థం లేదని విమర్శించారు.పంటనష్ఠ పోయిన రైతులను ఆదుకుంటామని, దెబ్బ తిన్న రోడ్లు, చెరువులు, కాలువల పనులు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని ,కావాలంటే పనులు జరిగే చోటే అభివృద్ధిపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయలేదని కానీ ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో మీకు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ప్రజా పాలన నడిపిస్తున్న ప్రభుత్వం పై గాని, రేవంత్ రెడ్డి పై గాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే, ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవులు,షాహిద్ పాషా,శివకుమార్,ఇమాం,సాయాగౌడ్,మోర శ్రీనివాస్,గంపల వెంకయ్య,ధనుంజయ్,వరిగే విట్ఠల్, ప్రభుగౌడ్,రవీందర్ రెడ్డి,ధనావత్ శంకర్,ఆరిఫ్,బుర్రకాయల బాబు,చికోటి లింగం,బాండ బాబు,మధు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా తరలించాలి...

**-తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**




నాగిరెడ్డిపేట్,అక్టోబర్06(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోగల మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా తరలించాలని సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామంలోని సుభాష్ చంద్ర బోస్ కాలనీలోని ఇండ్ల మధ్యలో కొనసాగుతున్న మద్యం దుకాణంలో మద్యం సేవించి నివాస గృహాల సమీపంలో మూత్ర విసర్జన చేస్తుండడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని,కాలనీ మహిళలు సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నసమయంలో మద్యం ప్రియులు దారి ఇవ్వకుండా ఇబ్బందులు కలుగజేస్తున్నారని పేర్కొన్నారు.కొందరు మద్యం సేవించి మతితప్పి ఇండ్ల సమీపంలోనే నిద్రిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల అట్టి మద్యం దుకాణాన్ని తొలగించి గ్రామానికి దూరంగా తరలించాలి కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యోగా ఒక మంచి ఔషధం

**యోగా నిపుణులు**

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 6
బీబీపేట మండల కేంద్రంలో తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి ఉన్నత పాఠశాలలో యోగా చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా యోగా నిపుణులు మాట్లాడుతూయోగా ఒక ఆధ్యాత్మిక సాధన మరియు యోగా మానసిక శారీరక అభివృద్ధికి దోహద పడుతుంది అని యోగా నిపుణులు చెప్తున్నారు. యోగా ప్రతి రోజు చేయడం ద్వారా శారీరకంగా దృఢంగా ఉండటం తో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంచుతోందని చెప్తున్నారు ముఖ్యంగా మారుతున్నటువంటి జీవనశైలి లో యోగా ప్రతి మనిషికి అవసరం దీని ద్వారా అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు అని బీపీ, కిడ్నీ సంబంధిత వ్యాధులు,షుగర్, అజీర్తి మోకాళ్ళ నొప్పులు, వేరికోవేయిన్స్, మైగ్రేన్, పక్షవాతం, గుండెపోటు, క్యాన్సర్ ఊబకాయ, ఆస్తమ, మానసిక సమస్యలు ఏకాగ్రత లోపం, మానసిక రుగ్మతలు, ఉద్వేగాలను నియంత్రణలో ఉంచడం దీర్ఘకాలిక సమస్యలు సర్వరోగాలు తగ్గించవచ్చని చెప్తున్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయాలని జీవన విధానంలో ఒక భాగం చేసుకోవాలని ప్రతిరోజు చేయాలని చెబుతున్నారు మన మండలం ఉన్న యోగా కేంద్రం లో చేరాలని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు పంపరీ శివరాజు, ఉప్పల అనంత్ కుమార్, చందుపట్ల శ్రీహరి, బింగి పెంటప్ప, వడ్ల భూమయ్య, కుర్ల రాజయ్య, దడిగే నర్సింలు, నగిరి దాకయ్య, శ్యాగ బాబు, సింగం మధు గౌడ్, గాడి పోచమ్మ, క్యాతం శంకర్, తుమ్మ రవీందర్ మరియు తుమ్మ మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీజెఐ గవాయ్ పై దాడికి యత్నించడాన్ని ఖండిస్తున్నాం

**- సిపి ఏం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6. (ప్రజాజ్యోతి)



రాజ్యాంగ బద్దమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒకలాయర్ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై చెప్పుతో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం... చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



గాంధారి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)
గాంధారి గ్రామ నూతన కమిటీ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆకుల రామస్వామి, ఉపాధ్యక్షుడిగా లైని రమేష్, ఏ. సురేష్, బొమ్మని సాయిలు, చాకలి మోహన్, కార్యదర్శిగా చందపురం రవిగౌడ్, కోశాధికారిగా దరావాస్తు రవి ఎంపికయ్యారు.సహాయక కార్యదర్శులుగా కమ్మరి సురేష్, మంగలి సాయిలు, సత్యనారాయణ, కుమ్మరి కిష్టయ్య, కటికే విజయ్, గంగి రమేష్, గడ శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

ఎల్లారెడ్డి అక్టోబర్-6(ప్రజా జ్యోతి)
ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడిఓ ప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని మీసాన్ పల్లి రైతు వేదికలో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయినందున ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ ఎంఈఓ రాజులు, మాస్టర్ ట్రైనర్లు దేవేందర్, శ్రీనివాస్,పీఓలు,



# ప్రత్యేక ఫీడర్ లైన్ ఏర్పాటు చేయాలి



నాగిరెడ్డిపేట్,అక్టోబర్06(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలలోని తాండూర్ గ్రామ శివారులో గల 33/11 కెవి సబ్ స్టేషన్ నుండి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ లైన్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయాలని ఈ సోమవారం ఎల్లారెడ్డి విద్యుత్ డీఈఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలోడీఈఈ విజయ సారథికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాండూరు, కిచ్చన్నపేట్, అక్కంపల్లి గ్రామాల్లో ప్రతిరోజు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రామంలోని సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్లు ఓవర్ లోడ్ తో ట్రిప్పు అవుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నదని గ్రామాల్లోకి వచ్చే కరెంట్ లైన్, పంటపొలాలకు వెళ్లే కరెంట్ లైన్ రెండు కూడ కలిసి ఒకే ఫీడర్ ద్వార విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్ నందు రెండు కలిసి ఒకటే ఫీడర్ ఉన్నందున, వ్యవసాయ బోరుబావులు వద్ద లైన్ ప్రాబ్లెమ్ ఉండి.ఎల్సీ తీసుకుంటే గ్రామంలో మొత్తం కరెంట్ పోతుందన్నారు.గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. దీనివలన ఇండ్లలో కరెంట్ పోతూ వస్తూ ఉంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల గ్రామాల్లో వున్న సింగిల్ ఫేస్ విద్యుత్ తొలగించి 25కెవి ట్రాన్స్ఫార్మర్లు అమర్చి,తాండూరు-కిచ్చన్నపేట్-అక్కంపల్లి గ్రామాల గృహావసరాల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. అందుకు సబ్-స్టేషన్ నందు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి గ్రామంలో కరెంట్ పోకుండా నిరంతరం ఉండేలా చూడాలని డీఈఈ ని వినతిపత్రంలో కోరారు.అందుకు డీఈఈ స్పందించి వారం పధిరోజులలోపు సమష్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి,పండరి,సాయిలు ఉన్నారు.

# రైతుల పట్ల చిత్తశుద్ధి ఏది?

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి



నాగిరెడ్డిపేట్,అక్టోబర్06(ప్రజాజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ మండలంలోని మంజీరా నది వరద ఉధృతితో తీరా ప్రాంత రైతుల పంట పొలాలు నీటమునిగి రైతులు ఆవేదన చెందుతున్నట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యాక్షుడు రాజ్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం సూచించిన కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనీ ఉద్దేశ్యంతో ఫసల్ భీమా యోజనను అన్ని రాష్ట్రాల్లో పటిష్టంగా అమలు పరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్త శుద్ధి లేకుండా ఫసల్ భీమా పథకంలో రాష్ట్ర వాటాను చెల్లించకుండా రైతులను వరదలతో నిండా ముంచి రైతులు నష్టపోయేలా చేసిందని ఆరోపించారు. నెల రోజులు పాటు మండలంలో తీరా ప్రాంత రైతుల పంటపొలాలు నీటిలో ఉన్న పట్టించుకోకుండా రాజకీయ పార్టీ నాయకులు పర్యాటక ప్రాంతంలాగా వచ్చి వెళుతున్నారని,రైతులకు మేలు చేసే పనిని ప్రభుత్వం చేయలేదని ఎద్దేవా చేసారు. గత నెల రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పర్యటించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిన నయా పైసా ఇవ్వలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేసారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,నాయకులు సత్యబోయిన శ్రీకాంత్, దేవిసింగ్,విష్ణు,అనిల్,కిషన్,సాయిలు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎల్లారెడ్డి అక్టోబర్-6(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుకాలం పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా రైతులకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లొంక రామ లింగేశ్వర ఆలయానికి కుర్చీలు డొనేట్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి) లొంక రామలింగేశ్వర ఆలయానికి కుర్చీలు డొనేట్ సిరికొండ మండల కేంద్రంలో గల శ్రీలొంక రామలింగేశ్వర స్వామి ఆలయానికి, జిల్లా కేంద్రానికి చెందిన సబ్బాని శ్రీనివాస్ త్రివేణి, కూతురైన రిషిక 21 కుర్చీలను ప్లాస్టిక్ టేబుల్ ను, సోమవారం వస్తు సామాగ్రిని దేవాలయానికి డొనేట్ చేయడం జరిగింది. డొనేట్ చేసిన రిషిక కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆ దేవుడు అన్నివేళలా తోడుండి కాపాడాలని, దేవుడు ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని, ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఆ దేవుని వేడుకొంటూ, దాతలందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటలు ఆడేవారు హాస్పిటల్ కు దూరంగా ఉంటారు



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి) ఆటలు ఆడేవారు హాస్పిటల్ కు దూరంగా ఉంటారు సి సి ఎం బి శాస్త్రవేత్త నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో 4.5 తేదీలలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్లో, మొదటి విజేత సహర్ష్ యాదవ్ పెయింట్స్ అండ్ హార్డ్వేర్ టీం గెలుపొందగా రెండవ బహుమతి పరమేశ్వర టెంట్ హౌస్ టీం విజేతలుగా నిలిచారు. సోమవారం క్రీడల ముగింపు లో ముఖ్యఅతిథిగా వచ్చిన సిసిఎంబి శాస్త్రవేత్త నీరటి దినేష్ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడేవారు హాస్పిటల్ కు దూరంగా ఉంటారు అని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా చదువులో ఆటల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. కొండాపూర్ వాలీబాల్ లింగును ఆదర్శంగా తీసుకొని ఇలాంటి లీగ్ మ్యాచ్ లు ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. 50 మంది ఆటగాళ్లు ఐదు జట్లుగా ఏర్పడి ఐపీఎల్ తరహాలో లింగ్ మ్యాచ్ లు ఆడారు. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠం రేపింది, ప్రేక్షకులు మ్యాచ్ ను చూసి ఆనందించారు. కార్యక్రమంలో ఫ్రాంచైజర్లు రమేష్ యాదవ్, గోపు మోహన్, జగన్ యాదవ్, మహేష్ గౌడ్, వాసు దారావత్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషన్ క్రాస్, ఉపాధ్యక్షుడు హర్షద్, కోశాధికారి గణేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, నీరటి శ్రీధర్, ఆకుల జగన్, మహమ్మద్ అబ్బాస్, భుక్యా చందర్, నల్ల మహేందర్ నాగుల రాజేశ్వర్, బాదావత్ మోహన్, గురుజల నర్సయ్య, సాయన్న క్రీడాకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## వయోవృద్ధులకు సన్మానం



ఎడపల్లి అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వయోవృద్ధులు రామారావు దేశముఖ్ ను వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. 2025 సంవత్సరానికి గాను సీనియర్ సిటిజన్ వెల్ఫేస్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆగస్టు నెలలో ఆరుగురు వయో వృద్ధులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు ఆయన ఎడపల్లిలోని రైతు వేదికలో జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. వయో వృద్ధుల్లో రామారావు దేశ్ ముఖ్ అందుబాటులో లేకపోవడంతో, అనివార్య కారణాలవల్ల సన్మాన కార్యక్రమానికి రాలేకపోయారు. సోమవారం ఎడపల్లిలోని ఆయన నివాస ఇంటికి వెళ్లి సన్మానించి జ్ఞాపికను అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పోల మల్కారెడ్డి, పేరిక రాజలింగం, శంకర్, గంగారెడ్డి, శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా కేసుల పరిష్కారం



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి) మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా కేసుల పరిష్కారం సిపి. నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల నుండి 18 ఫిర్యాదులను స్వీకరించిన సిపి పి సాయి చైతన్య. ఫిర్యాదుదారులు సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.





# ఆదివారం బిజెపి కండువా సోమవారం కాంగ్రెస్ కండువా

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి) ఆదివారం బిజెపి కండువా సోమవారం కాంగ్రెస్ కండువా. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పంది మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొంకటి రమేష్ ఆదివారం భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి తాండవ కప్పి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీపై అలిగి బిజెపి పార్టీలో చేరినట్లు వారి స్నేహితుల ద్వారా తెలిసింది. ఈ కార్యక్రమంలో మాలవత్ రవి, ఏనుగు రాజేందర్ రెడ్డి, నాగపురం శ్రీనివాస్, కిషన్, లింగారెడ్డి, నందిలాల్, గణేష్, సాయిలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నివారణపై అవగాహన

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 6 ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో పిల్లలకు ఆహ్వాన కల్పించిన సిఐ వినోద్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ మత్తు పదార్థాల పై విద్యార్థులకు మత్తు మందుల కు బానిస కావద్దని. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని. మీ తల్లిదండ్రులు మాట వినాలని . మీ యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలకు వినయం విధేయత కలిగి ఉండాలని చదువు పట్ల శ్రద్ధ చూపించాలని సిఐ అన్నారు మత్తు పదార్థాలకు లోను కావద్దని గంజాయి బీడీలు సిగరెట్లు త్రాగరాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. ఎస్సై సందీప్ ప్రశాంత్ కానిస్టేబుల్ సిబ్రాన్ సేలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మాక్లూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ) దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఐ డి సి ఎం ఎస్ సూపర్వైజర్ సాగర్ అన్నారు. ఈ మేరకు మాక్లూర్ మండలం గంగరమంద, వేణుకిసాన్ గ్రామాలలో ఐ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు జరపాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి క్వింటాల్ కి ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూ " అలాగే బి గ్రేడ్ 2,369 రూపాయలను రైతులకు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, కాలేవర్ ప్రశాంత్, జనార్ధన్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# పేట్రేగిపోతున్న ఇసుకాసురులు

ఎడపల్లి అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)

ఇసుకాసురుల ఆగడాలకు, అక్రమ రవాణాకు, అతివేగానికి అడ్డుకట్ట వేసేవారే కరువయ్యారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని నీలమడుగు ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాలీ ఆటో అతివేగానికి ఓ గేదె మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన సాయల మహేందర్ అనే వ్యక్తి రోజు మాదిరిగా తన గేదెలను మేపడానికి పశువుల మందలో వదిలేశాడు. పశువుల కాపరి గేదెలను మేపడానికి రహదారి మార్గం గుండా తీసుకెళ్తుండగా ఎటువంటి అనుమతి లేకుండా బోధన్ నుండి నిజామాబాద్ వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాలీ ఆటో అతివేగంతో పశువులను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒక గేదె అక్కడికక్కడే మృతి చెందగా మరో గేదే కాలు విరిగింది. దీంతో లక్ష 50 వేల రూపాయల వరకు నష్టం వాటిలిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పశువుల కాపరులు ప్రమాదానికి కారణమైన ఆటోను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. శాఖా పరమైన చర్యలు చేపట్టకపోతే అక్రమ ఇసుక రవాణా చేసే ముఠాలు మరింతగా పెట్రేగిపోయే ప్రమాదం ఉంది.

# 12 లోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

## – కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6. (ప్రజాజ్యోతి) సోమవారము సీఎంఆర్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశము ఐడిఓసి మీటింగ్ హాల్ నిర్వహించి, ఖరీఫ్ 2024-25 సీజన్లలో బకాయి ఉన్న మిల్లర్లను గడువు తేదీ: 12.11.2025 లోగా సీఎంఆర్ పూర్తి చేయాలని మరియు మిల్లర్లకు రోజు వారీ టార్గెట్ పూర్తి చేయాలని, ప్రతి మిల్లును ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విజిట్ చేయాలని ఆదేశించినారు. మరియు ప్రస్తుతం ప్రారంభం అయిన ఖరీఫ్ -2025-26 సీజన్ కి దాన్యం సేకరణకు కి గాను మిల్లుకు కేటాయించిన దన్యాన్ని దించుకొని వెంటేనే ట్రక్ చిట్ ని పిపిసి సెంటర్ ఇంచార్జీలకు ఇవ్వాలని మరియు మిల్లర్ అక్నాలెడ్జిమెంట్ చేయాలని, ఇందువలన రైతు కు త్వరగా డబ్బులు ఖాతాలో జమ అవుతాయని మిల్లర్లకు ఆదేశించారు, ఇట్టి సమీక్ష సమావేశములో జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు), ఎఫ్ సి ఐ డిపో మేనేజర్, నిజామాబాద్ మరియు జిల్లా సివిల్ సప్లై అధికారి మరియు జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ వారు పాల్గొన్నారు.

